A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260

సంచిక :01 సంపుటి : 133 మంగళవారం డిసెంబర్ 05- 2023 పేజీలు 4. వేల :4 /

కోస్తాకు తుఫాను ముప్పు.

ఆంధ్రప్రగతి అమరావతి డిసెంబర్04:
మిచాంగ్ బాపట్ల దగ్గర తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తీవ్ర తుఫాన్ దూసుకు వస్తోంది. దక్షిణ కోస్తా వైపు గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పయనిస్తూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ప్రవేశించింది.రేపు (డిసెంబర్ 5) మధ్యాహ్నం బాపట్ల దగ్గర తీవ్ర తుఫానుగానే తీరం దాటుతుందని ఐఎండీ ప్రకటించింది. ప్రస్తుతం నెల్లూరుకు 220కిలోమీటర్ల దూరంలో కొనసాగు తున్న మిచౌంగ్ ఎఫెక్ట్ తో గంటకు 90నుంచి 110కి.మీ గరిష్ట వేగంతో ఈదురు గాలులు వీయనున్నాయి. మిచౌంగ్ తీవ్ర తుఫానుతో సముద్రం అల్లకల్లోలంగా మారింది.
మిచాంగ్? తుపాను రేపు (డిసెంబర్? 5) బాపట్ల దగ్గర తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో తీవ్ర తుపానుగా మారి బాపట్ల.. మచిలీపట్నం మధ్య ఎక్కడైనా ల్యాండ్? అయ్యే అవకాశం ఉంది. డిసెంబర్ 4వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు.. బాపట్ల

తీరానికి 300 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం (వార్త రాసే సమయానికి) గంటకు 10 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. డిసెంబర్ 5వ తేదీ మంగళవారం మధ్యాహ్నం తర్వాత తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో 110 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచి ..చెట్లు కూలిపోయే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. బాపట్ల దగ్గర తీరం దాటుతుండటంతో.. సమీపంలో జాతీయ రహదారి 5, రైల్వే లైన్ ఉంది.. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగి.. విద్యుత్? సరఫరా నిలిచే అవకాశం ఉంది. తీర ప్రాంతాలకు ప్రయాణం చేయాలనుకునే వారు.. తమ ప్రయాణాలు వాయిదా వేసుకుంటే మంచిదని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో కొలిక్కిరాని సీఎం ఎంపిక

కాంగ్రెస్ పార్టీలో సీఎం ఎంపిక వ్యవహారం ఇంకా కొలిక్కిరాలేదు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వైపే పార్టీ హైకమాండ్ మొగ్గుచూపిందని.. ఆయన ఇవాళ ప్రమాణ స్వీకారం చేస్తారని తొలుత ప్రచారం జరిగింది.కానీ, అధికారిక ప్రకటన ఇప్పటి వరకు రాలేదు.. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై పార్టీలో తీవ్ర సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలోనే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎల్లా హోటల్ నుంచి ఢిల్లీకి వెళ్తున్నారు. ఆయనతో పాటు మరో నలుగురు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కూడా ఉన్నారు. వీరితో చర్చించిన తర్వాత.. సీఎం అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటన చేసే అవకాశం కనిపిస్తుంది.మరో వైపు రేపు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పరిశీలకులు సమావేశం కానున్నారు. అయితే, పరిశీలకులు దగ్గర నుంచి వివరణ తీసుకున్న తర్వాతే.. సీఎం అభ్యర్థి ఎవరు అనేది కాంగ్రెస్ హైకమాండ్

ఫైనల్ చేయనుంది. ఇక, రేపటి వరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎవరు అనేది తెలుస్తుంది.. మరో వైపు నేటి సాయంత్రం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులుగా సీతక్క, భట్టి విక్రమార్క ప్రమాణస్వీకారం చేయనున్నారనే వార్తలతో మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అలక బూనారు. అయితే, తనకూ ఇప్పుడే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

తుఫాను కారణంగా యువగళం పాదయాత్ర వాయిదా.

ఆంధ్ర ప్రగతి పిఠాపురం డిసెంబర్ 04:
నారా లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడింది. మిచౌంగ్ తుఫాన్ దూసుకొస్తుండటంతో యువగలం పాదయాత్రకు మూడు రోజుల విరామం ప్రకటించారు. ప్రస్తుతం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ కొత్తపల్లి తీరంలో పొన్నాడ శీలంవారి పాకల వద్దకు పాదయాత్ర చేరుకుంది.
రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. దీంతో లోకేష్ పాదయాత్రకు విరామం ప్రకటించారు. ఈ నెల 7న మళ్ళీ పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.
కాగా, ఇవాళ కోస్తా తీరానికి సమాంతరంగా పయనించనున్న తుపాను.. మంగళవారం మధ్యాహ్నం నాటికి తీవ్ర తుపానుగా మారి నెల్లూరు-మచిలీపట్నం మధ్య తీరం దాటనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు. మరోవైపు తుపాను ప్రభావంతో ఏపీ అప్రమత్తమైంది. ముఖ్యంగా విశాఖపట్నం, కృష్ణా, ఎన్టీఆర్, ప్రకాశం వంటి పలు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు.



తుఫాను బాధితులకు అండగా నిలవాలనీ చంద్రబాబు పిలుపు.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 04:
మిచాంగ్ తుపాన్ ఏపీ వైపుకు దూసుకొస్తున్న సంగతి తెలిసిందే. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం తుపాన్ సహాయక చర్యలపై దృష్టి పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతులకు నష్టాన్ని నివారించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో వర్షాలతో రైతులు నష్టపోయినా ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలులో ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేశారు. తుపాను బాధితులకు టీడీపీ కార్యకర్తలు అండగా ఉండాలని సూచించారు. మరోవైపు తుపాను తీవ్రత దృష్ట్యా యువగళం పాదయాత్రకు నారా లోకేశ్ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే.

మిచాంగ్ తుపాను పై సీఎం జగన్ సమీక్ష.

-ప్రతి జిల్లాకు రెండు కోట్ల రూపాయల నిధులు జారీ.
-నిన్న ఒక్కరోజే 97 వేల టన్నులు ధాన్యాన్ని సేకరించాం.
-6.5 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాం.
-బాధిత కుటుంబాలలకు రూ,2500 చొప్పున ఆర్థిక సాయం.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి డిసెంబర్ 04:
తుపాను పరిస్థితులపై ముఖ్యమంత్రి జగన్ సమీక్ష నిర్వహించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా పరిస్థితిని సీఎం జగన్ సమీక్షించారు. తీసుకోవాల్సిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత్తలపై ఎనిమిది మంది జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి హోంమంత్రి తానేటి వనిత, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. తుపాను సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం అధికారుకు సూచించారు. హుద్‌హుద్ లాంటి పెద్ద పెద్ద తుపాన్లను చూసిన అనుభవం మనకు ఉందని, తుపాన్లను ఎదుర్కోవడంలో మన యంత్రాంగానికి మంచి అనుభవం ఉందని గుర్తుచేశారు. తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ, యంత్రాంగం సీరియస్‌గా ఉండాలని సూచించారు. బాపట్ల సమీపంలో రేపు సాయంత్రం తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారని, గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వచ్చే అవకాశం ఉందని, 7వ తేదీ నాటికి పరిస్థితులు కుదుటపడే అవకాశాలున్నాయని తెలిపారు. మిగతాది 3లో...

తెలంగాణ ఫలితాలు టీడీపీలో జోష్‌ను నింపాయా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 04:
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించాయి. ఈ ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేయకుండా విరమించుకొన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తాజా ఎన్నికల ఫలితాలతో సంతోష పడుతున్నారు అన్న చర్చ జరుగుతుంది.తన శిష్యుడు రేవంత్ రెడ్డి హవా కొనసాగడం, బీఆర్ఎస్ కు పరాజయం ఎదురు కావటం చంద్రబాబుకు ఆనందం కలిగించాయి అని చర్చ జరుగుతుంది.
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు రేవంత్ రెడ్డి లోపాయికారిగా సహాయం చేస్తారని భావన వెరసి టిడిపి అధినేత చంద్రబాబు సంతోషంలో ఉన్నారని చర్చ జరుగుతుంది. రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యర్థి పార్టీలు చంద్రబాబు మనిషిగానే ట్రీట్ చేస్తాయి. ఇక తెలుగుదేశం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా ఎప్పుడు చంద్రబాబును విమర్శించలేదు.
స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసిన క్రమంలో కూడా చంద్రబాబుకు మద్దతుగా రేవంత్ రెడ్డి అనేకసార్లు వ్యాఖ్యలు చేశారు. తాను చంద్రబాబు మనిషిననే రేవంత్ రెడ్డి తన మాటల ద్వారా స్పష్టం చేశారు. ఇక ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకోవడం చంద్రబాబుకు ప్లస్ అవుతుంది అన్న భావన వ్యక్తం అవుతుంది. బీఆర్ఎస్ పార్టీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైయస్సార్సీపి ఇంటర్నల్ గా సహకరిస్తుంది, ఈ రెండు పార్టీల మధ్య రహస్య సంబంధాలు ఉన్నాయని ఎంతోకాలంగా చర్చ జరుగుతున్న వేళ, బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు బిఆర్ఎస్ అధికారంలో లేదు కాబట్టి అంతగా సహకరించే అవకాశం లేదని కూడా చర్చ జరుగుతుంది.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి చక్రం తిప్పిన రేవంత్ రెడ్డి ఏపీలో వచ్చే ఎన్నికలకు తనకు సహాయం చేస్తాడని భావిస్తున్న చంద్రబాబు, మార్పు కోరుకుంటూ తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ మార్పు కోసం కూడా ఇవ్వాలని భావిస్తున్నట్లుగా సమాచారం.
తెలంగాణలో ఎన్నికల ఫలితాలు వైయస్ జగన్మోహన్ రెడ్డిని షాక్ కు గురి చేయగా, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు మాత్రం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్టుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా చూసుకుంటే తెలంగాణ రాష్ట్రంలో పోటీకి కూడా టిడిపి అభ్యర్థులను నిలపకుండా, వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి కోసమే చంద్రబాబు నిర్ణయం తీసుకున్నాడని ప్రచారమైన వేళ, తాజాగా వచ్చిన ఫలితాలు చంద్రబాబుకు సంతోషాన్ని కలిగించాయి.



ప్రజలకు అందుబాటులో ఉంటాం: కేటీఆర్

హైదరాబాద్:
తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. భారాస ముఖ్యనేతలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశానికి తాజా ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలతోపాటు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకున్నారు. ఓటమి పాలైన నియోజకవర్గాల్లోని పరిస్థితులపై సమీక్షించారు. దీంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన భారాస ఎమ్మెల్యేలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. పదేళ్లలో భారాస అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. భారాస గౌరవప్రదమైన స్థానాలను సాధించిందని, ప్రతిపక్ష బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.

స్పందన వినతులను సత్వరమే పరిష్కరించండి.

-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు వెంకట శివ, కామేశ్వరరావు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 04:
జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు వెంకట శివ, కామేశ్వరరావులు సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.
1)నందికొట్కూరు మండల వాస్తవ్యుడు కే.పెద్ద శేషన్న తల్లి పుల్లమ్మ కు మద్దిగట్ల గ్రామంలో సర్వే నంబర్ 113/4%దీ% లో 1.66 ఎకరాలు,112/2 లో 1.28 ఎకరాలు,మరియు 67/1%ూ%8 లో 0.29 సెంట్లు వుందని... మా బంధువు మాకు తెలియకుండా ఆన్లైన్లో పట్టాదారు పాసుపుస్తకాలు అతని పేరు మీదకు చేయించుకున్నాడని.... అడుగితే మాపై దౌర్జన్యం చేస్తున్నాడని పట్టాదారు పాసుపుస్తకాల్లో అతని పేరు తొలగించి మా పేరు మీద చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)బనగానపల్లి మండలం ఎర్రగుడి గ్రామ కాపురస్థురాలు వెంకటలక్ష్మికి 2019 సంవత్సరంలో ఇల్లు మంజూరై గృహాన్ని నిర్మించుకున్నానని కాని ఇప్పటివరకు సంబంధిత బిల్లు మొత్తం రాలేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు.
3) నంద్యాల పట్టణ వాస్తవ్యురాలు రాజ్యలక్ష్మి భర్త సుధాకర్ 2022 సంవత్సరంలో చనిపోయాడని..



కూలి పని చేస్తూ కుమార్తెతో జీవిస్తున్నానని కుటుంబ పోషణ భారంగా ఉందని ప్రభుత్వం ప్రభుత్వం నుండి ఏదైనా సహాయం అందించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తును సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 180 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ సంబంధిత అధికారులకు జారీ చేశారు

ఓటర్ల జాబితాలో నమోదుకు డాక్యుమెంట్లు తప్పనిసరి.

-బిఎల్ఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 04:
ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబదిత డాక్యుమెంట్లను ఫైల్ చేసుకున్న తర్వాతనే ఓటర్ల జాబితాలో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ బి ఎల్ వో లను ఆదేశించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని నంద్యాల తాసిల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదుకు ఫార్మ్ 6, తొలగింపులకు ఫార్మ్ 7 , మార్పులు చేర్పులకు ఫార్మ్ 8 సంబంధిత డాక్యుమెంట్లను ఫైల్ చేసుకున్న పిదప జాబితాలో పొందుపరచాలని ఆదేశించారు. డెత్ ఓటర్లకు సంబంధించి దృపత్రాలు సమర్పించని పక్షంలో పంచనామ నిర్వహించి సంబంధిత పత్రాలు ఫైల్ చేసుకుని తొలగించాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా బిఎల్ఓ ల రిజిస్టర్లు నిర్వహిస్తూ ప్రొసీజర్ ప్రకారం ఫాలో కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ తనిఖీ సమయంలో ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లినట్లు నిర్ధారణ అయితే సంబంధిత బిఎల్ఓ లపై చర్యలు తప్పవన్నారు.అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శిస్తూ కార్యాలయంలో జనం గుమి కూడకుండా ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పనులు ముగించి పంపించాలన్నారు. కార్యాలయంలో ఏవైనా పరికరాలు ఇతర సదుపాయాల లోపాలు ఉంటే పై అధికారుల నుండి తెప్పించుకోవాలని కలెక్టర్ సతీష్ గారిని ఆదేశించారు. వీలైనంత త్వరలో ప్రజల పనులను పూర్తి చేసి పంపించాలని కలెక్టర్ సూచించారు.

భారతీయ జెండా స్టికర్స్, కార్ ఫ్లాగ్స్ విక్రయాల ద్వారా నిధుల సేకరణ.

-సాయుధ ధళాల అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 04:
దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన సాయుధ ధళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటామని... సాయుధ దళాల సిబ్బంది అభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు విరివిగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సైనిక్ బోర్డ్ చైర్మన్ డా. మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఛాంబర్ లో ఈనెల 7వ తేదీ సాయుధ ధళాల పతాక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాక దినోత్సవ స్టికర్స్ కార్ ఫ్లాగ్స్ ను జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్న రూతతో కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సైనిక్ బోర్డ్ చైర్మన్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ సాయిధ ధళాల పతాక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల సిబ్బంది అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్07న సాయుధ సైనిక జెండా దినోత్సవాన్ని జరుపుకుంటారని... ఆ రోజున, సాయుధ సిబ్బంది అభివృద్ధి కోసం భారతీయ జెండా స్టికర్స్, కార్ ఫ్లాగ్స్ ను మరియు ఇతర వస్తువులను విక్రయించి నిధులు సేకరిస్తారన్నారు. ఫ్లాగ్ డే సందర్భంగా సేకరించిన

నిధులను యుద్ధంలో మరణించిన వారి పునరావాసం కోసం కూడా ఉపయోగిస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు పతాకదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కరాటే పోటీలలో ఛాంపియన్ షిప్ సాధించిన బాల అకాడమీ విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 04:
దక్షిణాది రాష్ట్రాల్లో జరిగిన కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో నంద్యాల పట్టణానికి చెందిన బాల అకాడమీ విద్యార్థులు చాంపియన్ షిప్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఎంజీఎం రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మరియు మాధవి లత తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దక్షిణాది రాష్ట్రాల్లో జరిగిన కరాటే పోటీలలో కర్నూలు పట్టణంలోని దేవి ఫంక్షన్ హాలునందు డిసెంబర్ 3 వ తేదీన అనగా ఆదివారం జరిగిన మేయర్ కప్ దక్షిణ రాష్ట్ర కరాటి పోటీలలో బాల అకాడమీ పాఠశాల విద్యార్థులు పతకాల పంట పండించారు. 9 కేటగిరీల విభాగాలలో బాల అకాడమీ పాఠశాల విద్యార్థులు, బంగారు–13 మరియు సిల్వర్– 9 కాంస్య –14 పతకాలను సాధించి టీమ్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసు కొన్నారు. నంద్యాల పట్టణానికి చెందిన మసీదు సురేష్ లక్ష్మీదేవి దంపతుల కుమార్తె ఏడవ తరగతి చదువుతున్న ఎం. నందిని కరాటే పోటీలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత హర్షమును వ్యక్తం చేశారు. ఈ విజయాలకు కృషి చేసిన కరాటే శిక్షకులు

అయిన ఎల్ మహేష్ యాదవ్, టి. రామకృష్ణ కి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు వ్యాయామ ఉపాధ్యాయులు అయిన శ్రీనివాసులు, సురేష్ లు పాల్గొన్నారు.

డ్రాపవుట్స్ పై విద్యార్థి, వాలంటీర్ల సంఘాలకు అవగాహన.

-జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 04:
జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదేశాల మేరకు గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే 100 శాతం పూర్తయిన సందర్భంగా డ్రాపవుట్స్ ను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యార్థి, వాలంటీర్ల సంఘాలతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశామని డిఈఓ సుధాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విద్యార్థి సంఘాలు, వాలంటీర్ల సంఘాలు మంగళవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

చంద్రబాబు శ్రీశైలం పర్యటన వాయిదా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 04:
మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఏపీ పై గట్టిగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లాలలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. ముఖ్యంగా కోస్తా... ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.తీవ్ర తుఫాన్ గా బలపడిన మిచౌంగ్.. గంటకు కొన్ని వందల కిలోమీటర్లు వేగంతో కదులుతూ ఉంది. ప్రస్తుతానికి చెన్నైకి 90 కిలోమీటర్లు, నెల్లూరుకి 170 కిలోమీటర్లు.. బాపట్లకు 300 కిలోమీటర్లు మచిలీపట్నానికి 320 కిలోమీటర్ల దూరంలో..కేంద్రీకృతం అయి ఉంది. నేడు రేపు కూడా కోస్తాంధ్రలో ఓ మోస్తారు వర్షాలు పడనున్నాయి అని వాతావరణ శాఖ తెలియజేయడం జరిగింది. దీంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో శ్రీశైలం పర్యటనను వాయిదా వేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం మంగళవారం శ్రీశైలం మల్లన్నను దర్శించుకోవాలి.ఈ క్రమంలో చంద్రబాబు పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు కూడా సిద్ధమయ్యాయి. అయితే మిచౌంగ్ తుఫాన్ ప్రభావం గట్టిగా ఉండటంతో... శ్రీశైలం పర్యటన రద్దు చేసుకున్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ మంజూరైన తర్వాత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలను సందర్శిస్తున్నారు.మొదట తిరుమలలో శ్రీవారిని తర్వాత విజయవాడలో కనకదుర్గమ్మ, సింహాచలంలో అప్పన్ననీ దర్శించుకున్నారు. తర్వాత శ్రీశైలం మల్లన్నతో పాటు కడప దర్గా, మేరీమాత చర్చిలను కూడా... చంద్రబాబు సందర్శించనున్నారు. దీంతో మిచౌంగ్ తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత శ్రీశైలం దర్శించుకోవాలని చంద్రబాబు నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.



జోరు వానలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 04:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు క్రాంతి నగర్ లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి జోరు వానలో కూడా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి గడప తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్నారు అదేవిధంగా రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎక్కడికి వెళ్లిన ఆశీస్సులు అందిస్తున్నారని వచ్చే ఎన్నికలలో కూడా వైయస్ఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.

డ్రాపవుట్స్ ను గుర్తించి సమాచారం ఇవ్వండి.

-మీడియా సోదరులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 04:
గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే 100 శాతం పూర్తయి విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థుల డ్రాపవుట్స్ ను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మీడియా సోదరులకు పిలుపునిస్తూ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 5–18 సంవత్సరాల లోపు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించామని.... అయినప్పటికీ డ్రాపవుట్స్ ను గుర్తించి సంబంధిత సమాచారాన్ని అధికారులకు చేరవేస్తే తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటారని... ఇందుకు మీడియా సోదరులు సహకరించాలని సూచించారు. అన్ని మండలాలకు జిల్లా అధికారులను స్పెషల్ అధికారులుగా నియమించామని సంబంధిత మండలాల్లో 30 గృహాలను ర్యాండమ్ తనిఖీ చేసి నివేదికలు ఇస్తున్న నేపథ్యంలో ఏ ఒక్క పిల్లవాడు బడి బయట ఉండకుండా ఉండాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు. అన్ని మండలాల్లో వాలంటీర్లు ఇంటింటికి తిరిగి బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలకు పంపించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించే కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మిచాంగ్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి.

-రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు.

-టెలికాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి సంద్యాల డిసెంబర్ 04:
నైరుతి బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్ర వాయుగుండం తుపానుగా మారుతున్న దృష్ట్యా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. సోమవారం ఆయన చాంబర్లో తుఫాన్ ప్రభావిత పరిస్థితుల అప్రమత్తతపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ మిచాంగ్ తుపాను ప్రభావిత కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రుద్రవరం, ఆళ్లగడ్డ తదితర ప్రభావిత మండలాల్లో మరింత అప్రమత్తంగా ఉండి సంభవించే అంతరాయాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్యుత్తు రవాణా, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అగ్నిమాపక శాఖ, డిఎంహెచ్వో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు వేసుకున్న పంటలను తుఫాన్ పరిస్థితుల నుండి కాపాడుకునేందుకు అవసరమైన చర్యలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం అందించాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని జలాశయాలు, చెరువులలోని నీటి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రక్షిత మంచినీరు, నిత్యావసర సరకుల పంపిణీ, వైద్య శిబిరాల ఏర్పాటుపై సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ఆర్డీఓలు, తాసిల్దార్లు ఎప్పటికప్పుడు వర్షపాతం నమోదు వివరాలను తెలుసుకుంటూ సంబంధిత ప్రభావిత మండలాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకొని ఎల్లవేళలా 24/7 సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంద్యాల కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514-294898, నంద్యాల ఆర్డీవో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514-221550, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్

7815959529, డోన్ ఆర్డీవో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 7815959535 లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.
జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత మిద్దెల్లో నివాసం ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో వుండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. మిచాంగ్ తుఫాన్ పట్ల పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ కు వివరించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానిక కేంద్రంలో నివాసం ఉండి ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రమాదంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు

మిచాంగ్ తుపాను పై సీఎం జగన్ సమీక్ష

ఇప్పటికే జిల్లాల కలెక్టర్లకు నిధులు విడుదలచేశామని, అత్యవసర ఖర్చులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున నిధులు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నామని, వీరంతాకూడా జిల్లాల యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారని అన్నారు.
ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని, పశువులకూ ఎలాంటి ప్రాణనష్టం రాకూడదని సూచించారు.
ఆమేరకు వెంటనే చర్యలు తీసుకోవాని ఆదేశించారు. కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడుకోవడం అన్నది చాలా ముఖ్యమైనదని,
నిన్న ఒక్కరోజే 97 వేల టన్నులు ధాన్యాన్ని సేకరించామని, 6.5 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. పంటకోయని ప్రాంతాల్లో వీలైనంత మేర కోయకుండా వాయిదా వేసుకుంటే మంచిదని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కోసిన ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలని, యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.తేమ, రంగు లాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఇది మనకు అంత్యంత ప్రాధాన్యతాంశమని పేర్కొన్నారు.
తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాలనుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. 308 శిబిరాల ఏర్పాటుకు గుర్తించామని, అప్పటివరకూ 181 తెరిచామని చెప్తున్నారు. అవసరమైన చోట వెంటనే శిబిరాలను తెరిచి ప్రజలను అక్కడకు తరలించాలి. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ 5, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ 5 కూడా ఉన్నాయి.
"ఇతర రాష్ట్రాలకు లేని, మనకు మాత్రమే ఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ. విలేజ్ క్లినిక్స్, ఆర్బీకేలు కూడా మనకు ఉన్నాయి. ఇది మనకు ఉన్న పటిష్టమైన బలం. ఇతర రాష్ట్రాలకు ఇలాంటి వ్యవస్థ లేదు. ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలి.ఈ వ్యవస్థను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తపాను వల్ల, భారీవర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలి. సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలు ఉండాలి. మందులు, తాగునీరు, మంచి ఆహారం అందించాలి. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు, సదుపాయాలు విషయంలో ఎలాంటి లోటూ రాకూడదు. క్యాంపునుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలి. ప్రతి ఒక్కరికీ రూ.1000 లేదా కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.500 పెంచి రూ.2500ఇవ్వాలి. క్యాంపులకు రాకుండా, ఇళ్లలోకి నీళ్లు చేరిన వారికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు కిలోచొప్పున అందించాలి.ఈ రేషన్‌ను వారికి సకాలంలో సక్రమంగా అందించాలి. గాలులు వల్ల, వర్షాల వల్ల గుడిసెల్లాంటివి దెబ్బతింటే వారికి రూ.10వేలు అందించాలి. బాధితుల పట్ల దయతో, సానుభూతితో అందించాలి. పరిహారాన్ని సకాలంలో అందించాలి. తుపాను తగ్గు ముఖం పట్టిన 24 గంటల్లో వీటిని అందించాలి. గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాల్సినవి ఇవ్వాలి" అని సీఎం ఆదేశించారు.
ఎమర్జెన్సీ సర్వీసుల నిర్వహణపై దృష్టిపెట్టాలి.
జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలి.గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలి.తుపాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి.పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికిన నిర్వహించాలి
- విద్యుత్, రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికిన వాటిని సరిచేయాలి.సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టిపెట్టాలి.
తుపాను, వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తిచేయాలి.నేను కూడా ప్రజల దగ్గరకు వెళ్లి.. కలెక్టర్లు బాగా చేశారా? లేదా? అడుగుతానుబాగానే చేశారని ప్రజలు సంతోషంగా నాకు చెప్పాలి.తుపాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతాను, ప్రభుత్వం యంత్రాంగం పనితీరుపై అడిగి తెలుసుకుంటాను,సహాయం అందలేదని, బాగా చూసుకోలేదన్న మాట బాధితులనుంచి వినిపించకూడదు,సంతృప్తకర స్థాయిలో బాధితులందరికీ సహాయం అందాలి.ఈ సాయంత్రం నుంచి ప్రత్యేకాధికారులు జిల్లాల్లో పర్యవేక్షణ ప్రారంభిస్తారు.డబ్బులు ఇంకా అవసరమైతే..వెంటనే పంపించడానికి అన్నిరకాలుగా ఏర్పాట్లు చేశాను.ఒక ఫోన్ కాల్ దూరంలో మేం ఉంటాం. ఏం కావాలన్నా వెంటనే అడగండి.సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికిన నడవాలి.

హంద్రీ కాల్వకు కొట్టుకుపోయిన పైపులైన్

- అధికారుల నిర్లక్ష్యంతో గండి.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు డిసెంబర్ 04:
నందికొట్కూర్, మండలంలోని మల్యాల దగ్గర ముచ్చుమరి ఎత్తిపోతల పథకం నుండి హంద్రీ నివా కు నీటిని తరలించే కాల్వకు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కాల్వకు గండిపడి కొట్టుకుపోయాయి, ఆదివారం, సిపిఎం పార్టీ బృందం గండిపడిన ప్రాంతాన్ని వారు పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి పకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణ, శ్రీ నాగన్న మాట్లాడుతూ ముచ్చుమరి కాల్వ నిర్మాణం సమయంలో మల్యాల సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇంజనీర్లు అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, మల్యాల గ్రామంలో గత 25 సంవత్సరాలలో ముచ్చుమరి హంద్రీ నివా పథకాల నిర్మాణంలో గ్రామానికి చెందిన రైతు పొలాలు నీటిమప్పులో పోవడంతో మిగిలిన పొలానికి రైతుల సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు, కాలువ నిర్మాణం సమయంలో పొలాలు వెళ్లేందుకు కాల్వపై బ్రిడ్జి నిర్మించాలని అప్పట్లో రైతులు కోరడం జరిగింది, ఇంజనీరింగ్ అధికారులు తాత్కాలికంగా పైపులు వేసి దారి ఏర్పాటు చేశారు, ఈ దారికి ప్రతి సంవత్సరం రైతులు రెండు లక్షలు ఖర్చులతో పొలాలకు వెళ్లేందుకు మరమతులు చేసుకుంటున్నారని అన్నారు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పైప్ లైన్ వేసిన ప్రాంతం కుంగిపోయి గండి పడడంతో రైతులు, కూలీలు పొలాలు వెళ్లేందుకు త్రివర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంలో బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చిన ముచ్చుమరి ఎత్తిపోతల పథకం అప్పటి ఈ ఈ, రెడ్డి శంకర్ రెడ్డి మల్యాల గ్రామ రైతులకు హామీ ఇచ్చి అక్కడ ఉన్న కంకర ,ఇసుక ,పైపు వాటికి సంబంధించిన మెటీరియల్స్ తరలించుకుపోయా రూ తప్ప బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదు అన్నారు, అధికారులు నిర్లక్ష్యంతో నేడు కాల్వ వేసిన పైపు లైన్ కుంగిపోయి గండిపడడంతో రైతులు త్రివరా ఇబ్బంది పడుతున్నారు, ఇప్పటికైనా ఇంజనీర్లు అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రైతులు ఎలనాయుడు, శ్రీరాములు గౌడ్, మద్దిలేటి, నాగరాజు, శ్రీనివాసులు ,చాంద్బాషా ,షరీఫ్ ,కమల్ సాహెబ్, మౌలాలి, లక్ష్మన్న ,శాలు తదితరులు పాల్గొన్నారు

రాయిపల్లి డి హైవే రోడ్డు కు హైమాక్స్ లైట్లు ఏర్పాటు కై విజ్ఞప్తి

జహీరాబాద్
జాతీయ రహదారి 65, జహీరాబాద్ మండలం,రాయిపల్లి డి వద్ద గల టి రోడ్డు పై హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని రాయిపల్లి 'డి' గ్రామ యువత విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు వద్ద రాయిపల్లి డి మార్గంలో వివిధ వివిధ గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులు, కంపెనీలలో పనిచేసి కార్మికులు, రాయిపల్లి మార్గంలో వివిధ గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికులు పెరగం వల్ల రద్దీ పెరిగి రాత్రి సమయంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. తద్వారా యక్సిడెంట్ లు పెరిగి ప్రాణ నష్టం జరుగుతుంది. కావున వెంటనే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయడం చేయాలని యువత కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, అయిదాల అలెక్స్, మిదిదొద్ది నగేష్, మిదిదొడ్డి చిన్న, ద్యావరంపల్లి చిన్న, అయిదాల నిరంజన్, అయిదాల సునీల్, మౌలానా, ఆశ్మ, అయిదాల సీమోన్, రమేష్, మ్యాతరి రాజు, రమేష్, అనిల్, డేవిడ్, లడ్డు, దినకర్, సంపత్, రాబొట్, కళ్ళు ప్రభాకర్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిరథ సాధకుడికి అభినందనల వెల్లువ

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి - హ్యాట్రిక్ విజయం మరింత బాధ్యత పెంచింది

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు)
పటాన్చెరు నియోజకవర్గం నుండి మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ సంక్షేమాన్ని మరింత విస్తృతం చేస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గం నుండి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా సోమవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ పరిధిలోని వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం దశాబ్ది కాలంలో 9వేల కోట్ల రూపాయలతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలిపామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తామని తెలిపారు. తన విజయానికి సంపూర్ణ సహకారం అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే మణిక్ రావు విజయం సాధించడంతో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

జహీరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆదివారం నాడు వెలువడిన శాసనసభ ఎన్నికల్లో జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కొన్నింటి మణిక్ రావు తన సమీప అభ్యర్థి డా ఆగం చంద్రశేఖర్ పై 12,297 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించడంతో బిఆర్ఎస్ నాయకులు ఖిజర్ యఫై తన అనుచర బృందంతో కలిసి మండల పరిధిలోని శేకపూర్ గ్రామంలో సుప్రసిద్ధమైన చరిత్రాత్మక నేపథ్యం కలిగిన హాజరత్ శేక్ శహబుద్దిన్ దర్గా ఆవరణలో టపాసులు కాల్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం బిఆర్ఏస్ నాయకులు ఖిజర్ యఫై మాట్లాడుతూ జహీరాబాద్ ఎమ్మెల్యేగా కొన్నింటి మణిక్ రావు విజయం సాధించడం నియోజకవర్గ ప్రజల విజయం అని, నియోజకవర్గ ప్రజలు స్థానికుడైన మణిక్ రావుకు పట్టం కట్టి మరోసారి అవకాశం కల్పించడం హర్షించదగ్గ పరిణామం అని, శేకపూర్ గ్రామం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కొన్నింటి మణిక్ రావుకు 1423 ఓట్లు ఆధిక్యత ఇవ్వడంపై గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రార్థనల అనంతరం బిఆర్ఎస్ నాయకులు ఖిజర్ యఫైకి ప్రముఖ వ్యాపారవేత్త మొహమ్మద్ సయీద్ గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మొహమ్మద్ సయీద్,జహీరాబాద్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు విజయ్ రాథోడ్, మొహమ్మద్ ఖలేద్, సద్దాం కుసంగి, మాక్సుద్ ఖాన్, గౌస్ ఖాన్, వెంకట్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, జగన్ ముదిరాజ్, అబ్దుల్ మాజిద్, సదర్ ఇసాక్ మియా, అమెర్ రేగుండా, రాజు పవార్, మోహన్ కేతవత్, పాండు నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

ఎన్టీఆర్ తర్వాత చరణ్ తో ఆమె...!

తాజాగా రామ్ చరణ్ కి జోడీగా జాన్వీ కపూర్ నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అంటూ వార్తలు వస్తున్నాయి. అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్ గా బాలీవుడ్ లో అడుగు పెట్టి చాలా కాలం అయింది. అక్కడ ఆశించిన స్థాయిలో సక్సెస్ లు దక్కలేదు. అయినా కూడా స్టార్ కిడ్ అవ్వడంతో ఆఫర్లు వచ్చాయి.. ఇంకా వస్తూనే ఉన్నాయి. అయితే టాలీవుడ్ లో ఈ అమ్మడి క్రేజ్ మామూలుగా లేదు. ఇప్పటికే ఎన్టీఆర్ కి జోడీగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమాలో నటిస్తోంది. దేవర రెండు పార్ట్ లు గా రాబోతున్న విషయం తెల్సిందే. రెండు పార్ట్ ల్లో కూడా జాన్వీ కపూర్ పాత్ర చాలా కీలకంగా ఉంటుంది అంటూ మేకర్స్ బలంగా చెబుతున్నారు. దేవర తో పాటు జాన్వీ మరే తెలుగు సినిమాను చేయడం లేదు. ఇప్పటికే ఆమె వద్దకు కొన్ని ఆఫర్లు వచ్చినా కూడా నో చెప్పింది. టాలీవుడ్ లో కంటే బాలీవుడ్ లో హిట్ అవ్వాలి.. అక్కడ మంచి విజయాలు సొంతం చేసుకోవాలనే కోరిక ఆమెకు స్ట్రాంగ్ గా ఉంది. అందుకే ఇప్పటి వరకు మరే తెలుగు సినిమాకు కమిట్ అవ్వలేదు అంటూ ఇన్ని రోజులు ప్రచారం జరిగింది. తాజాగా రామ్ చరణ్ కి జోడీగా జాన్వీ కపూర్ నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అంటూ వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం బుచ్చి బాబు ఇప్పటికే జాన్వీ కపూర్ తో చర్చలు జరిపాడని.. దేవర సినిమా తర్వాత రామ్ చరణ్ తో కలిసి నటించేందుకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. రామ్ చరణ్ వంటి పాన్ ఇండియా స్టార్ సినిమాలో నటించేందుకు బాలీవుడ్ స్టార్ ముద్దుగుమ్మలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాతో బాలీవుడ్ లో గుర్తింపు దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో ఓకే చెప్పిందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి ఎన్టీఆర్ దేవర సినిమా తర్వాత జాన్వీ కపూర్ తెలుగు లో రామ్ చరణ్ కి జోడీగా నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ విషయమై స్పష్టత రావాల్సి ఉంది. ఒక వేళ చరణ్ కి జోడీగా జాన్వీ నటిస్తే కచ్చితంగా సూపర్ గా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఉంటుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు

వంద కోట్ల మూవీలో బేబమ్మ..!

ఆ మధ్య తమిళ స్టార్ హీరో సూర్య సినిమాను చేజార్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టి అదే తమిళనాట ఒక భారీ చిత్రంలో నటించే అవకాశం దక్కించుకుంది. మెగా హీరో వైష్ణవ్ తేజ్ తో కలిసి ఉప్పెన సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఈ అమ్మడు తెలుగు లో తన మొదటి సినిమా టైటిల్ మాదిరిగానే ఉప్పెనలా దూసుకు వచ్చింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా కృతి శెట్టి టాలీవుడ్ లో తక్కువ సమయంలోనే నెం.1 గా అయ్యే అవకాశం ఉందని అంతా భావించారు. కృతి శెట్టి మొదటి మూడు నాలుగు సినిమాలు హిట్ అయినా ఆ తర్వాత నుంచి బ్యాక్ టు బ్యాక్ ఫెయిల్యూర్స్ మూట కట్టుకోవాల్సి వచ్చింది. దాంతో ఈ అమ్మడికి ఆఫర్లే కరువయ్యాయి. వరుస ఫ్లాప్స్ కారణంగా చేతి వరకు వచ్చిన రెండు మూడు పెద్ద హీరోల సినిమాలు కూడా చేజారి పోయాయి. ఆ మధ్య తమిళ స్టార్ హీరో సూర్య సినిమాను చేజార్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టి అదే తమిళనాట ఒక భారీ చిత్రంలో నటించే అవకాశం దక్కించుకుంది. కోలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం జయం రవి హీరోగా రూపొందబోతున్న వంద కోట్ల సినిమా 'జీనీ' లో కృతి శెట్టికి ఛాన్స్ దక్కింది. జీనీ సినిమాలో ముగ్గురు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా కనిపించబోతున్నారు. కళ్యాణి ప్రియదర్శన్, వామిక లతో పాటు జయం రవి 'జీనీ' సినిమాలో కృతి శెట్టి కూడా కనిపించబోతుంది. సినిమాలో ఆమె పాత్ర ఏంటి.. ఆమెకు ఈ సినిమా అయినా బూస్ట్ ని ఇచ్చి ఆఫర్లు తెచ్చి పెడుతుందా అనేది చూడాలిం

మీడియం రేంజ్ హీరోలు.. అందరూ ఒకేసారి..

ప్రస్తుతం టాలీవుడ్ లో చాలా సినిమాలకు రిలీజ్ డేట్ సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకు చాలా కారణాలే ఉన్నాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో చాలా సినిమాలకు రిలీజ్ డేట్ సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకు చాలా కారణాలే ఉన్నాయి. ప్రధానంగా చెప్పుకోవాలంటే ప్రభాస్ 'సలార్' మూవీ అనుకోకుండా రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకోవడంతో డిసెంబర్ నెలలో రావలసిన చాలా సినిమాలు వెనకడుగు వేశాయి. ఇక వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఇప్పటికే అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతున్నాయి. సంక్రాంతి సీజన్ అయిపోయాక 2024 మార్చిలో మీడియం రేంజ్ హీరోలు తలపడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మీడియం రేంజ్ హీరోల్లో మార్చ్ రిలీజ్ ని మొదటగా కన్ఫర్మ్ చేసుకుంది ఉస్తాద్ హీరో రామ్ పోతినేని. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డబుల్ ఇస్మార్ట్"?' 2024 మార్చ్ 8 రిలీజ్ అని ఎప్పుడో అనౌన్స్ చేశారు. ఇక డిసెంబర్ లో ఎలాగైనా తన సినిమాని విడుదల చేయాలని పట్టుదలగా కూర్చున్నాడు విశ్వక్ సేన్. కానీ అది జరగలేదు. సినిమా రిలీజ్ పోస్ట్ పోన్ చేయడం ఇష్టం లేకున్నా చేసేదేం లేక రామ్ తో తలపడేందుకు 'గ్యాంగ్స్ అఫ్ గోదావరి' సినిమాతో బరిలోకి దిగుతున్నాడు. ఇక ఆ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' కూడా మార్చి కి షిఫ్ట్ అయింది. మొదట సంక్రాంతికి రిలీజ్ అనుకున్నారు. కానీ షూటింగ్లో జాప్యం జరగడంతో సినిమాని మార్చిలోనే తీసుకొస్తామని తాజాగా దిల్ రాజు అధికారికంగా ప్రకటించారు. కచ్చితంగా రిలీజ్ డేట్ చెప్పలేదు కానీ మార్చి మూడో వారంలో ఈ సినిమాని రిలీజ్ చేయాలని మేకర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పోస్ట్ ప్రొడక్షన్ అయ్యాక కొత్త రిలీజ్ అయిన అఫీషియల్ గా అనౌన్స్ చేస్తారు. ఇక ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న సందీప్ కిషన్ 'ఊరు పేరు



భైరవకోన' సైతం అదే మార్చిలో వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇంకా రిలీజ్ డేట్ ఫిక్స్ చేయలేదు కానీ నిర్మాత అనిల్ సుంకర త్వరలోనే దీనిపై డెసిషన్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. వీళ్ళతోపాటు అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ లాంటి కొన్ని చిన్న చిత్రాలు కూడా మార్చి రేస్ లో ఉన్నాయి మార్చ్ అయిపోతే తిరిగి ఏప్రిల్ లో ఎన్టీఆర్ 'దేవర' తో పాన్ ఇండియా సినిమాలు రిలీజ్ కి క్యూ కడతాయి. కాబట్టి వీలైనంతవరకు రిస్క్ లేకుండా మీడియం రేంజ్ హీరోలు మార్చి లోపు థియేటర్స్ లో తమ సినిమాని రిలీజ్ చేసేయాలి. లేదంటే ఓవైపు థియేటర్ల సమస్యలతో పాటు కలెక్షన్స్ తగ్గిపోయే అవకాశాలుంటాయి. అందుకే మార్చ్ మీదే మీడియం రేంజ్ హీరోలు దృష్టి పెడుతున్నారు. వీళ్ళు మాత్రమే కాదు ముందు ముందు మార్చిలో రాబోయే సినిమాల లిస్ట్ పెరిగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి

టీమిండియాతో టెస్టు సిరీస్‌కు దక్షిణాఫ్రికా జట్టు ఇదే!

ఈ నెల 10 నుంచి భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా టీమిండియా 3 టీ20లు, 3 వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. డిసెంబరు 26 నుంచి తొలి టెస్టు, వచ్చే ఏడాది జనవరి 3 నుంచి రెండో టెస్టు జరగనున్నాయి. ఈ రెండు టెస్టుల సిరీస్ కోసం ఇటీవలే భారత జట్టును ప్రకటించగా... తాజాగా దక్షిణాఫ్రికా కూడా జట్టును ప్రకటించింది.

ఈ సిరీస్ లో సఫారీ జట్టుకు టెంబా బవుమా కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. యువ బ్యాట్స్ మన్ ట్రిస్టాన్ స్టబ్స్ తొలిసారి టెస్టు జట్టుకు ఎంపికయ్యాడు. బ్యాట్స్ మన్ డేవిడ్ బెడింగ్ హామ్, ఫాస్ట్ బౌలర్ నాంద్రే బర్గర్ కూడా ఈ సిరీస్ ద్వారా టెస్టు క్రికెట్ గడప తొక్కుతున్నారు.

దక్షిణాఫ్రికా టెస్టు జట్టు...

టెంబా బవుమా (కెప్టెన్), డీన్ ఎల్గార్, ఐడెన్ మార్ క్రమ్, డేవిడ్ బెడింగ్ హామ్, టోనీ డి జోర్జి, కీగన్ పీటర్సన్, కైల్ వెర్రీన్, ట్రిస్టాన్ స్టబ్స్, వియాన్ ముల్డర్, గెరాల్డ్ కోట్జీ, మార్కో యన్సెన్, కేశవ్ మహరాజ్, లుంగీ ఎంగిడి, కగిసో రబాడా, నాంద్రే బర్గర్.

కాగా, టీమిండియాతో జరిగే టీ20, వన్డే సిరీస్ లకు కూడా దక్షిణాఫ్రికా జట్లను ప్రకటించారు. టీమిండియాతో వైట్ బాల్ సిరీస్ లకు టెంబా బవుమా, కగిసో రబాడాలకు విశ్రాంతి కల్పించారు. వీరిద్దరూ టెస్టు సిరీస్ కు అందుబాటులో ఉంటారు. టీ20, వన్డే సిరీస్ ల్లో దక్షిణాఫ్రికా జట్లకు ఐడెన్ మార్ క్రమ్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు

ఆ పాత్రలు చేస్తే రాజశేఖర్ కెరీర్‌కి తిరుగుండదు

ఇటీవలే రిలీజ్ అయిన ట్రైలర్ లో జీవిత, జీవితం అంటూ రాజశేఖర్ చెప్పిన డైలాగ్స్ హైలెట్ గా నిలిచాయి.టాలీవుడ్ లో ఒకప్పుడు హీరో, విలన్ రోల్స్ చేసి యాంగ్రీ యంగ్ మెన్ గా పేరు తెచ్చుకున్న రాజశేఖర్ ప్రస్తుతం తన సెకండ్ ఇన్నింగ్స్ లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్నారు. నితిన్ హీరోగా రాబోతున్న 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాలో రాజశేఖర్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే రిలీజ్ అయిన ట్రైలర్ లో జీవిత, జీవితం అంటూ రాజశేఖర్ చెప్పిన డైలాగ్స్ హైలెట్ గా నిలిచాయి. ప్రముఖ రచయిత వక్కంత వంశీ ఈ సినిమాను డైరెక్టర్ చేస్తున్నారు



ఈ మూవీలో రాజశేఖర్ పాత్రని ఎంతో ఫన్నీగా డిజైన్ చేశారట వంశీ. ట్రైలర్ చూస్తేనే అది అర్థమవుతుంది. నిజానికి నితిన్ మూవీలో రాజశేఖర్ చేస్తున్నారంటే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలోనో లేకపోతే విలన్ పాత్రలోనో నటిస్తున్నారని అందరూ అనుకున్నారు. కానీ అలా కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎంటర్టైనింగ్ ఉన్న పాత్రలో రాజశేఖర్ కనిపించబోతున్నారు. అయితే రాజశేఖర్ తన సెకండ్ ఇన్నింగ్స్ లో క్యారెక్టర్ రోల్స్ కాకుండా విలన్ రోల్స్ ఎంచుకుంటే..

ఆయన కెరియర్ కి అది మరింత ప్లస్ అయ్యే అవకాశం ఉందని సినీ జనాల్లో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎలాగూ మన టాలీవుడ్ కి విలన్ల కొరత ఉంది. ఆయన తోటి నటులు జగపతిబాబు, శ్రీకాంత్ ఇప్పటికే విలన్స్ గా వరుస ఆఫర్స్ తో బిజీగా ఉన్నారు. దీంతో రాజశేఖర్ కూడా అదే దారిలో అడుగులు వేస్తే బాగుంటుందని అభిమానులు సైతం కోరుకుంటున్నారు. ప్రజెంట్ రాజశేఖర్ రెమ్యూనరేషన్ కూడా అంతంత మాత్రంగానే ఉందని తెలుస్తోంది. కాబట్టి ఈయన కనుక విలన్ రోల్స్ చేస్తే సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస ఆఫర్స్ వచ్చే ఛాన్స్ ఉంది. రీసెంట్ టైమ్స్ లో గోపీచంద్ 'రామబాణం' సినిమాలో నటించే ఛాన్స్ వచ్చినా కొన్ని రీజన్స్ వల్ల రాజశేఖర్ ఆ సినిమాని వదులుకున్నారట. ఇక నుంచి అయినా ఇంపార్టెన్స్ ఉన్న రోల్స్ ఎంచుకుంటే ఆయన కెరీర్ కి ఏ మాత్రం తిరుగు ఉండదని అభిమానులు అంటున్నారు. ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత రాజశేఖర్ బిగ్ స్క్రీన్ పై కనిపించబోతున్నారు. మరి తన సెకండ్ ఇన్నింగ్స్ లో ఈ సినిమా ఆయనకి ఎంతలా హెల్ప్ అవుతుందో చూడాలి. కాగా ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్, ట్రైలర్ తో ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ మూవీపై ఆడియన్స్ లో మంచి హైప్ నెలకొంది. నితిన్ సరసన శ్రీలీలా హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని **శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ పై నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్ 8న ఈ మూవీ థియేటర్స్ లో సందడి చేయనుంది.**